



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :73 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ గురువారం 18 డిసెంబర్ 2025


# స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

**కూటమి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలన్న పవన్**

**గిరిజన గ్రామాలకు రహదారి కల్పించే 'అడవి తల్లి బాట'కు అధిక ప్రాధాన్యం**

**'పల్లె పండుగ 1.0' ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం**

**పంచాయతీరాజ్ సిబ్బంది శిక్షణలో దేశంలోనే ఏపీకి ప్రథమ స్థానం**

**ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక చేయూత**



కూటమి ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశగా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రిగా ఆయన పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన 'పల్లె పండుగ 1.0' పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంపై కలెక్టర్లకు అభినందనలు. ఈ కార్యక్రమం కింద గ్రామాల్లో 4,000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, రైతులకు అండగా 22,500 మినీ గోకులాలు, 15,000 నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్‌ను విజయవంతంగా నిర్మించాం" అని తెలిపారు. ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి, రూ. 4,330 కోట్ల వేతనాలు చెల్లించామని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో చేయూతనిచ్చిందని వివరించారు. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన 'అడవి తల్లి బాట' కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అటవీ అనుమతుల విషయంలో పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల కలెక్టర్లు అద్భుతమైన పనితీరు కనబరిచారని అభినందించారు. ముఖ్యంగా, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 100 శాతం అనుమతులు సాధించడంపై ప్రశంసలు కురిపించారు. పంచాయతీరాజ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చే 'రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్' (=+ూూ)లో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచేందుకు పన్నుల వసూళ్లను డిజిటలైజ్ చేయడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో ఒక యూనిట్‌తో ప్రారంభమైన 'స్వచ్ఛ రథం' కార్యక్రమం నేడు 25 యూనిట్లకు చేరి సత్ఫలితాలనిస్తోందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్లకు సూచించారు.

## క్రికెటర్ శ్రీ చరణికి రూ. 2.5 కోట్ల చెక్కును అందజేసిన మంత్రి నారా లోకేశ్

**- ప్రపంచకప్ విజేత శ్రీ చరణికి రూ. 2.5 కోట్ల నగదు బహుమతి**

**-చెక్కును స్వయంగా అందజేసిన మంత్రి నారా లోకేశ్**

**-విశాఖలో ఇంటి స్థలం, గ్రూప్-1 ఉద్యోగం కూడా కేటాయింపు**

**-ప్రపంచకప్‌లో 14 వికెట్లతో సత్తా చాటిన కడపకు చెందిన శ్రీ చరణి**




మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన యువ క్రికెటర్ శ్రీ చరణికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 2.5 కోట్ల నగదు ప్రోత్సాహకాన్ని అందించింది. ఇవాళ ఉండవల్లిలోని తన నివాసంలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్వయంగా ఆమెకు ఈ చెక్కును అందజేశారు. ఈ నగదు బహుమతితో పాటు విశాఖపట్నంలో 500 గజాల నివాస స్థలాన్ని కూడా ప్రభుత్వం కేటాయించింది. ఆమె డిగ్రీ పూర్తి చేసిన తర్వాత గ్రూప్-1 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు ఇప్పటికే అధికారికంగా ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కడప జిల్లాకు చెందిన శ్రీ చరణి, ఇటీవల ముగిసిన ప్రపంచకప్‌లో భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అయిన ఆమె, ఈ టోర్నీలో మొత్తం 14 వికెట్లు పడగొట్టి సత్తా చాటింది. నవంబర్ 2న జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి భారత మహిళల జట్టు తమ తొలి ఐసీసీ ప్రపంచకప్ టైటిల్‌ను గెలుచుకున్న విషయం తెలిసిందే. గత నెలలోనే సీఎం చంద్రబాబు శ్రీ చరణిని అభినందించి, ఈ ప్రోత్సాహకాలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు



## పార్టీ మారినట్టు సరైన ఆధారాలు లేవు

**సాంకేతికంగా వారు ఇంకా బీఆర్ఎస్ సభ్యులేనని వెల్లడి**

**దానం, కడియం పిటిషన్లపై కొనసాగుతున్న విచారణ**

గత ఎన్నికల తర్వాత పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక తీర్పు ఇచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లను ఆయన బుధవారం తోసిపుచ్చారు. ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డిలపై అనర్హత వేటు వేయడానికి తగిన ఆధారాలు లేవని స్పీకర్ తన తీర్పులో స్పష్టం చేశారు. వారు పార్టీ మారినట్లు నిర్దిష్ట ఆధారాలను పిటిషనర్లు సమర్పించలేకపోయారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు సాంకేతికంగా ఇంకా బీఆర్ఎస్ సభ్యులుగానే కొనసాగుతున్నారని స్పీకర్ నిర్ధారించారు. ఈ తీర్పు బీఆర్ఎస్ వర్గాలకు ఊహించని షాక్‌గా మారింది. కాగా, ఇదే వ్యవహారంలో మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ ఇంకా పూర్తి కాలేదని, అది కొనసాగుతోందని స్పీకర్ కార్యాలయం తెలిపింది. దానం, కడియం స్పీకర్ నోటీసులపై వివరణ ఇచ్చేందుకు సమయం కోరినట్టు తెలుస్తోంది. వారు సమాధానం ఇచ్చాక త్వరలోనే వాటిపై కూడా నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.

## ప్రభుత్వానికి కలెక్టర్లే బ్రాండ్ అంబాసిడర్లు

**పాలనలో ఇక 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్'.. కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం-ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలని సూచన**

**ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచడంపై దృష్టి పెట్టాలన్న చంద్రబాబు-15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యమని స్పష్టీకరణ**



రాష్ట్ర పాలనలో వేగాన్ని పెంచి, ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' అనే సరికొత్త విధానాన్ని అమలు చేయనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' తరహాలోనే ఈ విధానం ఉంటుందని, ప్రభుత్వ పాలనకు జిల్లా కలెక్టర్లే బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలోని సచివాలయంలో ఇవాళ జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారుల పనితీరుకు ఇకపై ఇదే కొలమానం అవుతుందని తెలిపారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులను (గ్రీవెన్సులు) త్వరితగతిన పరిష్కరించి, ఆ వివరాలను పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచాలని ఆదేశించారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల సంతృప్తి స్థాయిని పెంచాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందని సీఎం అన్నారు. ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, యువత వంటి అన్ని వర్గాలకు మేలు చేయడం ద్వారా ప్రభుత్వానికి సానుకూలత వస్తుందన్నారు. పాలనలో ప్రజాప్రతినిధుల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని, వారి సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. ఒక జిల్లాలో అమలవుతున్న ఉత్తమ విధానాలను (బెస్ట్ ప్రాక్టీసెస్) ఇతర జిల్లాల్లోనూ అమలు చేయాలన్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన పది సూత్రాలను పటిష్టంగా అమలు చేసి 15 శాతం వృద్ధి రేటు సాధనలో భాగస్వాములు కావాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు... స్పీకర్ తీర్పుపై కేటీఆర్ ఫైర్

ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐదుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లను స్పీకర్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగంపైన, దేశ అత్యున్నత న్యాయస్థానాలపైన ఏమాత్రం గౌరవం లేదని ఈ ఘటనతో మరోసారి రుజువైందని కేటీఆర్ అన్నారు. కేవలం రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఫొటోలకు ఫోజులిస్తే సరిపోదని ఎద్దేవా చేశారు. తన తండ్రి రాజీవ్ గాంధీ తెచ్చిన ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని గౌరవించడంలో విఫలమైన అసమర్థ నేతగా రాహుల్ గాంధీ చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. అభివృద్ధి కోసమే పార్టీ మారామని చెబుతున్న ఎమ్మెల్యేలను కాపాడటం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. కేవలం ఉప ఎన్నికలకు భయపడే కాంగ్రెస్ పార్టీ, ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకోవడానికి వెనకాడుతోందని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై గ్రామాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, త్వరలో పంచాయతీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ భయపడుతోందని తెలిపారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడంలో కాంగ్రెస్ జాప్యం వెనుక ఉన్న భయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితోనే స్పీకర్ ఫిరాయింపుల పిటిషన్లకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పుల స్ఫూర్తిని విస్మరించి, స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ఒత్తిడికి స్పీకర్ తలొగ్గడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సాంకేతిక కారణాలతో ఎమ్మెల్యేలను తాత్కాలికంగా కాపాడుకోవచ్చని, కానీ వారి నియోజకవర్గాల్లోని ప్రజలు ఇప్పటికే ప్రజాక్షేత్రంలో వారిపై అనర్హత వేటు వేశారని కేటీఆర్ పేర్కొన్నారు.



# గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని పెన్షనర్స్ మరువకూడదు : ప్రత్తిపాటి

-భావితరాల కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ ప్రగతిలో విశ్రాంత ఉద్యోగులు భాగస్వాములు కావాలి

- రిటైర్డ్ ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.





చిలకలూరిపేట అక్షర విజేత

చంద్రబాబు సమర్థత వల్ల తమకు అందుతున్న ప్రయోజనాలు, ఉద్యోగాల భర్తీపై పెన్షనర్స్ ఆలోచన చేయాలని, దిగజారిన రాష్ట్ర ఆర్థికపరిస్థితిని చక్కబెడుతూనే, ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మంచిని, అభివృద్ధిని గమనించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్ నందు జరిగిన రిటైర్డ్ ఉద్యోగుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి, ఉద్యోగుల్నిసన్మానించిన అనంతరం ప్రసంగించారు. విశ్రాంత ఉద్యోగులు గత ప్రభుత్వం తమకు చేసిన అన్యాయాన్ని, రాష్ట్రానికి చేసిన



ఆర్థికవిధ్వంసాన్ని ఎప్పటికీ మరువకూడదని, తమ బిడ్డలైన భావితరాల భవిష్యత్ కోసం పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రత్తిపాటి సూచించారు. 15 ఏళ్లు కూటమిప్రభుత్వం అధికారంలో ఉంటేనే సర్వీస్ లో ఉన్న ఉద్యోగులతో పాటు, పెన్షనర్స్ కు కూడా విస్తృత ప్రయోజనం చేకూరుతుందన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, గౌరవాధ్యక్షులు లంకా ఆదినారాయణ రెడ్డి, చుక్కా విన్సెంట్ పాల్, బి. వెంకటప్ప, బిట్రా నాగేశ్వరరావు, కె. జాషువా, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా చెక్కుల పంపిణీ



తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నేటి వరకు పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలో సుమారు మూడు కోట్ల 80 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు జనసేన పార్టీ యువనేత బొలిశెట్టి రాజేష్ చెప్పారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు క్యాంప్ కార్యాలయంలో సుమారు 13 లక్షల విలువైన 23 చెక్కులను మండల అధ్యక్షులు ద్వారా రాజేష్ లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చేస్తున్న సేవలు ప్రజల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయి అన్నారు. కార్యక్రమంలో జనసేన తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి, చేపల రమేష్, పై బోయిన వెంకటరామయ్య, వాడపల్లి సుబ్బరాజు, కిలపర్తి వెంకటరావు , పాలు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామంలో ఘనంగా షర్మిలా రెడ్డి పుట్టినరోజు వేడుకలు..

అక్షర విజేత అరకులోయ..





అరుకు నియోజకవర్గంలోని గిరిజన గ్రామంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, పుట్టినరోజును వేడుకలు ఘనంగా, బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరుకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శెట్టి గంగాధర్ స్వామి, పాల్గొని, గిరిజన ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శెట్టి గంగాధర్ స్వామి మాట్లాడుతూ, వైఎస్ షర్మిలా రెడ్డి, గిరిజనుల హక్కులు, అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకురాలని ప్రశంసించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, గిరిజనుల సంతోషమే పార్టీ లక్ష్యమని అన్నారుపుట్టినరోజు వేడుకలు గిరిజన సంప్రదాయాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో మరింత ఉత్సాహంగా జరిగాయి. గిరిజనులు ఆనందోత్సాహాలతో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై తమ అభిమానాన్ని, నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుకలు గిరిజన ప్రజలతో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలమైన అనుబంధాన్ని మరింత బలోపేతం చేశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాకా బాబురావు, అరుకు మండల నాయకులు శెట్టి వినయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలలో 400 చలి దుప్పట్లు పంపిణీ.అరకులోయ



అక్షర విజేత అరకు లోయ..

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం బస్కీ పంచాయితీ పరిధిలోని దేవరపల్లి,దుంగ్యాపుట్,జాకర్ వలస గ్రామాలలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం చలి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సీతమ్మధార సమస్త సహకారంతో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, గిరిజన సంఘం మండల నాయకులు దశరథ్, కె.రామారావు గిరిజనులకు చలి దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా కిల్లో సురేంద్ర మాట్లాడుతూ ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేనివిధంగా చలివిజృంభిస్తుందని వృద్ధులు చిన్నారులు విద్యార్థులు తల్లి పోతున్నారని చలి తీవ్రత దృష్టిలో పెట్టుకొని పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో పివీటీజీలకు,ఇతర గిరిజనులకు ప్రభుత్వం చలి దుప్పట్లు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలల్లో చలి దుప్పట్ల పంపిణీ లేనందున వనికిస్తున్న చలిపులికి విద్యార్థులు అనే క ఆగచట్లకు గురి అవుతున్నారని ఆయన వాపోయారు. అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సీతమ్మధార గిరిజన గ్రామాల్లో 400 చలి దుప్పట్లు అందజేయడం అభినందనీయం అన్నారు. మరికొన్ని స్వచ్ఛంద సంస్థలు కూడా గిరిజనులును ఆదుకోవడానికి వృద్ధులకు చలి నుండి ఉపశమనం కలిగించడానికి చలి దుప్పట్లు పంపిణీ కి ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బస్కీ పంచాయతీ నాయకులు మాణిక్యం, రవిశంకర్,బలరాం,నర్సింగరావు, చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం నియోజకవర్గంలో ఆరోగ్య మౌలిక వసతులకు 20 కోట్లు

-75 ఆరోగ్య కేంద్రాలకు రూ.20 కోట్ల కేటాయింపు పై - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం

అక్షర విజేత జీలుగుమిల్లి:

పోలవరం నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాలలో ఉన్న 75 ఆరోగ్య కేంద్రాలకు ప్రభుత్వం మరియు ఆరోగ్యశాఖ సుమారు రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయడంపై పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జీలుగుమిల్లిలోని జీఆర్కే జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో జరుగుతున్న అభివృద్ధిని తట్టుకోలేక వైసీపీ నాయకులు అవాస్తవ ఆరోపణలు చేయడం తగదని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగా రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, బుట్టాయిగూడెం మండల ప్రెసిడెంట్ బుచ్చిరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్ద తేజ, చిర్రి శ్రీనివాస్, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్,కోనా కుమార్, పద్దం వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ఎమ్మెల్యే చిర్రి పనితీరు భేష్ అంటున్నా-గడ్డమాణుగు

అక్షర విజేత జీలుగుమిల్లి:



పోలవరం నియోజకవర్గం లో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే చిర్రి పరిపాలన శభాష్ అని గడ్డ మణుగు రవికుమార్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడిన ఆయన కూటమి ప్రభుత్వం సారథ్యంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఉరకలు పెట్టిస్తున్నారన్నారు. ఏళ్ల తరబడిగా ఉన్న రోడ్లు నూతన నిర్మాణాలు చేపడుతూ కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులు అందరూ ఎమ్మెల్యే పనితనానికి సహకరించాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లడానికి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన తెలిపారు.

# పల్నాడు జిల్లా షూటింగ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక



పల్నాడు జిల్లా అక్షరవిజేత

జడ్పీహెచ్ఎస్ కావూరు నందు షూటింగ్ బాల్ జిల్లా ఎంపికలు పూర్తి.

డిసెంబర్ 16 .2025 నా పల్నాడు జిల్లా షూటింగ్ బాల్ సీనియర్స్ విభాగంలో జిల్లా జట్ల ఎంపికలు బాల బాలికల విభాగంలో సెలక్షన్స్ పూర్తి అయినవి. ఈ సెలక్షన్స్ను పల్నాడు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చేబ్రోలు మహేష్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి బాలబాలికలు 130 మంది వరకు పాల్గొన్నారు. వీరిలో బాలురు 12 మంది బాలికలు 12 మంది నీ ఎంపిక చేసి ఈ నెల 19. 20 .21 తేదీలలో కర్నూలులో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు తలబడతారు. ఈ పోటీలను పల్నాడు జిల్లా షూటింగ్ బాల్స్ సెక్రటరీ షేక్ అమీర్ హుస్సేన్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలక ప్రసాద్ మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు తిరుమల భాయ్ మరియు నాదెండ్ల మండలం ఎస్ జి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ షేక్ ఇస్మాయిల్ పిడి పిఈటిలు బీర్ల శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు హనీమిరెడ్డి ప్రేమ్ నవీన్ మనోహర్ లు పాల్గొన్నారు. మరియు ఎంపికల్లో సెలెక్ట్ అయిన ప్లేయర్స్ అభినందించినారు.

# గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట

చిలకలూరిపేట అక్షర విజేత "



శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్సులు "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు ఉదయం 6-30 గంటల నుంచి 8-00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి 13 వ వార్డు ఎస్ టి కాలనీలో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వార్డులో కావలసిన కల్వెట్లు,డ్రైన్లు నోట్ చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు. పుల్లారావు చేసిన అభివృద్ధిని వార్డు ప్రజలకు తెలియచేస్తు ప్రచారం చేయాలనీ,రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో విజయఢంకా మ్రోగించేలా ఇప్పటినుంచే కార్యక్రమాలు చేయాలనీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో, ఏఎంసి వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కో-క్లస్టర్ సయ్యద్ వహబ్, వార్డు అధ్యక్షులు నాగురా, బూత్ కన్వీనర్లు తోకల వెంకటేశ్వర్లు,పాలపర్తి శ్రీను, వార్డ్ ఇంచార్జి బషీరుణ్, ఆర్ పి లు సముద్రవేణి, రాణి, అజహారుద్దీన్,ముస్తఫా, శ్రీకాంత్,పిల్లి లెనిన్,గోల్డ్ సుభాని,హనుమాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# గత పాలకులు తమకు చేసిన మోసాన్ని క్రైస్తవ సమాజం ఎప్పటికీ మరువకూడదు : ప్రత్తిపాటి

- ఏసుక్రీస్తు బోధనలు, సన్మార్గం, బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయం.

- సచివాలయ సిబ్బంది నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాజీమంత్రి ప్రత్తిపాటి.





చిలకలూరిపేట అక్షర విజేత

కూటమిప్రభుత్వం మైనారిటీ వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, క్రైస్తవ సంఘాల బలోపేతానికి సహకారం అందిస్తోందని, క్రైస్తవ సమాజాన్ని ఓటు బ్యాంకుగా వినియోగించుకొని గతపాలకుల తమకు చేసిన మోసాన్ని క్రైస్తవ సోదరులు ఎప్పటికీ మరువకూడదని మాజీమంత్రి, శాసనసభ్య లు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. పట్టణంలోని వెంకటేశ్ గ్రాండ్ హోటల్ నందు నియోజకవర్గ సచివాలయ సిబ్బంది నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి.. ముందుగా కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.

ప్రభుత్వ పథకాల్ని, సేవల్ని ప్రజలకు చేరువ చేస్తున్న సచివాలయ సిబ్బంది.. పండుగల నిర్వహణ లోనూ ప్రజల్ని భాగస్వాముల్ని చేస్తూ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ప్రత్తిపాటి కొనియాడారు. ప్రపంచ పండుగ అయిన క్రిస్మస్ మత సామరస్యానికి, శాంతికి, ప్రేమకు, ఐక్యతకు ప్రతిరూపమన్న ప్రత్తిపాటి.. ఏసుక్రీస్తు చూపిన సన్మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ డీఈ అబ్దుల్ రహీమ్, టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆలోచనల్ని మార్చే శక్తి అంగన్ వాడీ సిబ్బందికి ఉంది : ప్రత్తిపాటి

**- ప్రభుత్వాలు మారకూడదన్న అంగన్ వాడీ సిబ్బంది ఇంటింటి ప్రచారం ప్రజల్ని ప్రభావితం చేస్తుంది -రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల ప్రయోజనాల్ని పల్లె ప్రజలకు అర్థమయ్యేలా వివరించండి.**

**- జీతాల పెంపు, పథకాల వర్తింపు వంటి అంగన్ వాడీ సిబ్బంది న్యాయమైన కోరికల్ని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ ల దృష్టికి తీసుకెళ్తాను**

**- నియోజకవర్గ పరిధిలోని అంగన్ వాడీ టీచర్లు, సూపర్ వైజర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి**







చిలకలూరిపేట అక్షర విజేత

కూటమిప్రభుత్వం సుదీర్ఘ కాలం అధికారంలో ఉంటేనే ప్రజలతో పాటు.. ప్రభుత్వ విభాగాల్లోని సిబ్బందికి మేలు జరుగుతుందని, జీతాలు పెంచాలన్న అంగన్ వాడీ సిబ్బంది న్యాయమైన కోరికను, పథకాలు వర్తింపచేయాలన్న విజ్ఞప్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ల దృష్టికి తీసుకెళతానని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు భరోసా ఇచ్చారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు బుధవారం జరిగిన అంగన్ వాడీ సిబ్బంది సమావేశంలో, చిలకలూరిపేట పట్టణ, రూరల్, నాదెండ్ల మండలంలోని అంగన్ వాడీ టీచర్లు, సూపర్ వైజర్లకు ప్రభుత్వం పంపిణీ చేసిన 216 స్మార్ట్ ఫోన్లను ప్రత్తిపాటి స్వయంగా అందజేశారు. అనంతరం అంగన్ వాడీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ఏర్పాటులో అంగన్ వాడీ సిబ్బంది సత్తా, సమర్థత ఎంతో ఉందన్నారు. డ్వాక్రా, అంగన్ వాడీ, ఇతర మహిళా అనుబంధ విభాగాలకు అండగా నిలిచింది, జీతాలు పెంచింది, ఇతర ప్రోత్సాహకాలు అందించింది చంద్రబాబేనన్నారు.

**స్మార్ట్ వర్క్ తో ప్రజలకు మరింత సేవ చేయొచ్చు..**

రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి, ఆదాయం పెరిగితే ప్రభుత్వం తప్పకుండా అంగన్వాడీలకు న్యాయం చేస్తుందన్న ప్రత్తిపాటి. చంద్రబాబు ఆరాటాన్ని గమనించి, ఆయన పనితీరుపై ప్రజల్లో విస్తృతప్రచారం చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు కూడా లభించడం లేదన్న అసంతృప్తి అంగన్ వాడీల్లో కనిపిస్తోందని, చంద్రబాబుపై నమ్మకంతో సమర్థంగా పనిచేయాలని ప్రత్తిపాటి అంగన్ వాడీ సిబ్బందికి హితవు పలికారు. అంగన్వాడీల జీతాన్ని రూ.10,500కు పెంచింది, స్మార్ట్ ఫోన్లు ఇస్తోంది చంద్రబాబే నన్నారు. హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ ద్వారా ప్రజలకు మరింత సేవ చేయొచ్చన్న ఉన్నత లక్ష్యంతో నే ముఖ్యమంత్రి అన్ని విభాగాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెడుతున్నారన్నారు.

**చంద్రబాబు ప్రతి ఆలోచనను ప్రజల్లోకి తీసుకెళ్తే, ఆయన దృష్టిలో పడతారు**

20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేందుకు తీవ్రకృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల సమర్థత వల్ల రాష్ట్ర ఆదాయం పెరిగి ప్రజలకు, రాష్టానికి మేలు జరుగుతుందన్నారు. జగన్ చేసిన అప్పులు తీరుస్తూనే ప్రతినెలా ఉద్యోగులకు సక్రమంగా జీతాలు, పెన్షన్లు అందిస్తూ, ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వడం సామాన్య విషయం కాదన్నారు. ఈ అంశాలపై పల్లె ప్రజల్లో అవగాహన పెంచి, అంగన్ వాడీలు ప్రభుత్వ ప్రతిష్ట పెంచాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు ప్రతి ఆలోచనను ప్రజల్లోకి తీసుకె ళ్తే, అంగన్ వాడీలు తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టిలో పడతారన్నారు. ప్రజలు పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించేలా వారిని చైతన్యం చేయాలని ప్రత్తిపాటి అంగన్ వాడీ సిబ్బందికి సూచించారు.

కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, సిడిపిఓ శాంతికుమారి, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లాలోనే పోలవరం ప్రాంతాన్ని కలపాలి.

**-హాస్టల్ లకు ఏ ఎన్ ఎం ల నియామకం చేపట్టాలి.-మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలనీ**

**-రాష్ట్ర ఎస్ టి కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి కు వినతి.**





బుట్టాయగూడెం . అక్షర విజేత .

పోలవరం మండలంలోని బోడిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల సందర్శనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ల బుజ్జి రెడ్డి మరియు కమిషన్ సభ్యులు కాకి లక్ష్మి లకు గిరిజన సంఘం నాయకులు కారం భాస్కర్ మరియు బొరగం భూచంద్రావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం ను కలపాలని, గిరిజన విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు . పోలవరంజిల్లాలో పోలవరం నియోజకవర్గం,గోపాలపురం,కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, టి. నరసాపురం మండలాలలో ఉన్న ఆదివాసీ గ్రామాలను కలిపి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రకటన చేయాలన్నారు.రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి తొలి సంతకంలో అన్ని హాస్టల్ లకు ఏ ఎన్ ఎం లను నియమిస్తామని తెలిపారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఎన్నాళ్ళు ఐనా మంత్రి తొలి సంతకం అమలుకు నోచుకోలేదన్నారు. అనేక పాఠశాలలో విద్యార్థుల అనారోగ్యం పాలై ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అన్ని ఆశ్రమ పాఠశాలలో ఏ ఎన్ ఏం లను నియమించాలన్నారు. 2023 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాయని , ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. ఐటీడీఏ పరిధిలో అన్ని ఆశ్రమ పాఠశాలలకు టెండర్ ద్వారా సరఫరా అవుతున్న సరుకులు మరియు కూరగాయలు నాణ్యత ఉండటం లేదని అన్నారు.వారంకు సరిపోయేలా కూరగాయలు ఒకేసారి తీసుకోని రావడం కూరగాయలు పాడై పోతున్నాయని విద్యార్థులకు కొని పెట్టలేని పరిస్థితి నెలకొందన్నారు.వసతి గృహలకు భోజనశాల,వంట షెడ్,క్వాటర్స్(వార్డెన్ విశ్రాంతి గది ) ఆటస్థలం, ల్యాబ్ లు సదుపాయాలు కల్పించాలన్నారు.వసతి గృహాల మెయింటెనెన్స్ క్రింద చీపుళ్లు,ఫినాయిల్, బ్లీచింగ్, మరమ్మతులు వాటికి నిధులు మంజూరు చేయాలన్నారు. తెల్లం వారిగూడెం గ్రామ గిరిజనుడు కణితి వెంకయ్య తనకు ఉన్న 2ఎకరాల భూమిని 2017సంవత్సరంలో పాఠశాలకు ఇచ్చారని ఇంతవరకు పూర్తి స్థాయి పరిహారం,ఉపాధి అందలేదని తెలిపారు.ఆశ్రమ పాఠశాలకు నోట్ పుస్తకాలు పాత పద్దతిలో ఇవ్వాలని అన్నారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్ టీ కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి మాట్లాడుతూ హాస్టల్ లకు ఏ ఎన్ ఏం లను నియమించేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచేందుకు,గిరిజన విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంకు కమిషన్ నివేదిక అందజేస్తుందని తెలిపారు.

# భూ ఆక్రమణ ఆరోపణలు అవాస్తవం'



అక్షర విజేత మెంటాడ:-

గుర్లగెడ్డ మినీ రిజర్వాయర్ భూములను అక్రమించినట్టు తనపై వస్తున్న ఆరోపణల్లో అణుమాత్రం కూడా వాస్తవం లేదని విజయనగరానికి చెందిన అప్పన్నబాబు స్పష్టం చేశారు. కొందరు రైతుల నుంచి నేను కొన్నేళ్ళక్రితమే ఇక్కడ భూములు కొనుగోలు చేశానన్నారు. కొనుగోళ్ళలో ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డులపరంగా అన్నీ సక్రమంగా ఉన్నవాటినే కొనుగోలు చేసినట్టు చెప్పారు. ఆ భూమిపై ఇంతవరకు ఎటువంటి వివాదాలు లేవని తెలిపారు. కొద్దిరోజులుగా కొందరు వ్యక్తులు మినీ రిజర్వాయర్ భూముల్లో కొంతమేర తాను అక్రమించినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అప్పన్నరాజు ఆవేదన వ్యక్తంచేశారు. రిజర్వాయర్ స్పిల్ వే సమీపంలో ఉన్న తన భూమిలో కొంతభాగాన్ని ఆక్రమణ భూమిగా వారు దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. రిజర్వాయర్ సాధారణ నీటిమట్టానికి మించి వరదనీరు చేరే పక్షంలో స్పిల్ వే ద్వారా నీటిని బయటకు విడుదల చేయాల్సి వచ్చినపుడు అవసరమైతే ఆనీరు వెళ్లే ప్రాప్తికి ప్రభుత్వం నష్ట పరిహారం ఇస్తే తన భూమిని వదులుకోవడానికి తనకు అభ్యంతరం లేదని ఆయన స్పష్టం చేశారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారంపై స్పందించి నిజానిజాలు నిగ్గుతేల్చేందుకు చర్యలు చేపట్టాలని అప్పన్నరాజు విజ్ఞప్తి చేశారు. రిజర్వాయర్ ఆధారిత రైతులంతా బాగుండాలని కోరుకునే వారిలో తాను ముందుంటానని ఆయన ఉద్ఘాటించారు. తప్పుడు ఆరోపణలు, తప్పుడు ప్రచారం ఆపాలని అప్పన్నరాజు కోరారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల కు శక్తి యాప్ వలన లాభాలు,రోడ్డు భద్రత నియమాలు(ట్రాఫిక్ రూల్స్) మొదలగు వాటి పై ఎస్ ఎన్ కాలేజీ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వివరించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపిఎస్

పల్నాడు జిల్లా అక్షర విజేత

నరసరావు పేట లోని ఎస్ ఎస్ ఎన్ కాలేజీ ఆడిటోరియం నందు విద్యార్థులకు డ్రగ్స్,ట్రాఫిక్ రూల్స్,విద్యార్థినులకు,మహిళలకు శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనం మరియు ఉపయోగించే విధానాన్ని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...

లిమాదక ద్రవ్యాల వినియోగం – మానవ మనుగడకు హానికరం

మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి మనమందరం నడుంబిగిద్దాం. మనమందరం నడుం బిగిద్దాం

ఈ కార్యక్రమం ద్వారా యువతలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన పెంపొందించడమే ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

ఈ అవగాహన కార్యక్రమంలో విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి వారి సేవలను వినియోగించుకొనునున్నట్లు తెలిపారు.

కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన, నడవడిక, చదువు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

ప్రస్తుత సమాజంలో యువత చాలా తేలికగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని,వీరిలో 15 నుంచి 30 సంవత్సరాల వయస్సు వారు ఎక్కువగా ఉంటున్నారని, వారు గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడి మానసిక నియంత్రణ కోల్పోయి తమ వ్యసనాలను తీర్చుకోవడానికి నేర పవృత్తి వైపు మళ్ళి నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, కావున తల్లిదండ్రులు – ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి,వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా 370 ఈగల్ క్లబ్స్ ను ఏర్పాటు చేసినట్లు, కావున తమ తమ పరిసరాలలో గంజాయి,మాదక ద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన లేదా విక్రయించిన సదరు సమాచారాన్ని దగ్గరలోని పోలీస్ వారికి గాని, 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని తెలిపారు.

మహిళకు మరియు విద్యార్థినులకు శక్తి యాప్ ఉపయోగాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బాలికల,మహిళల భద్రత కొరకు శక్తి యాప్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

ఈ యాప్ మహిళలు భద్రత కొరకు ప్రత్యేకంగా రూపొందించినట్లు, అత్యవసర సమయంలో మహిళలు శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ వినియోగం గురించి తెలియజేశారు.

శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ యొక్క ఉపయోగాలు

బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ గురించి ఎస్ ఓ ఎస్ యాప్ నందు తెలియపర్చవచ్చని తెలిపారు.

శక్తి యాప్ ఉపయోగాల గురించి బాలికలకు,విద్యార్థినులకు అవగాహన కల్పించడం కొరకు శక్తి బృందాలు స్కూలు, కాలేజీలలో కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.

రోడ్డు భద్రత(ట్రాఫిక్ రూల్స్) నియమాలు

డ్రంక్ అండ్ డ్రైవ్, హై స్పీడ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా పోలీసులు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రస్తుత సమాజంలో వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు.

మైనర్లు వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నట్లు,కావున వారికి ఎట్టి పరిస్థితులలో వాహనాలు ఇచ్చి ప్రోత్సహించరాదని తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రమాదాలు జరిగి చనిపోతున్న వారిలో ఎక్కువమంది హెల్మెట్ వాడక పోవడమే కారణమని తెలిపారు. కావున ద్విచక్ర వాహనాల మీద ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.




సెల్ ఫోన్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితులలో డ్రైవింగ్ చేయరాదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు. నరసరావుపేట సబ్ డివిజన్ ఇంచార్జ్ డిఎస్పి ఎం.హనుమంతరావు , మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి. ఎం.వెంకటరమణ , నరసరావుపేట 1వ పట్టణ సీఐ ఫిరోజ్ , నరసరావుపేట 2వ పట్టణ సీఐ ప్రభాకర్ , నరసరావుపేట రూరల్ సీఐ ఎం.విసుబ్బారావు నరసరావుపేట ట్రాఫిక్ సిఐ లోకనాథం గారు, కళాశాల కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ఎన్ .సి .సి మేజర్ బి. ఎస్ రామ కృష్ణంరాజు మరియు పోలీసు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు







## చిలకలూరిపేట ఏరియా గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు పెన్షనర్స్ డే వేడుకలు మరియు 75 సంవత్సరాలు వయస్సు నిండిన పెన్షనర్స్ కి సన్మాన కార్యక్రమములో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రత్యేక ఆహ్వానం మేరకు విశిష్ట అతిథిగా పాల్గొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్.










చిలకలూరిపేట అక్షర విజేత

మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ చేస్తున్న ఉద్యోగం నుండి రిటైర్ అయిన తర్వాత కొంతమంది పిల్లలంతా సెటిల్ అయ్యారు వాళ్ల పెళ్లిళ్లు కూడా అయ్యాయి ఇప్పుడు ఖాళీ గానే ఉంటున్నాము అంటుంటారు.ఎప్పుడు కూడా ఖాళీగా ఉండకుండా ఏదో ఒక వ్యాపకం గా పెట్టుకొని మనం బిజీగా ఉండేటట్లు అయితే మన వయస్సు కూడా మనకు అసలు గుర్తుకు కూడారాదు. అది మనిషి మానసికంగా ఉల్లాసంగా ఉండటానికి మనిషి ఎక్కువ కాలం జీవించడానికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. మనసు ఉల్లాసంగా ఉండాలంటే మన వయస్సు వారితోటి తరచుగా కలుసుకోవడం, గడిచిపోయిన జ్ఞాపకాలను తిరిగి నెమరు వేసుకోని ఆనాటి జ్ఞాపకాలని తిరిగి గుర్తుకు తెచ్చుకుంటే మనసులో ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటుందన్నారు.లి

ఆ రోజు మనం చేసినటువంటి పనులన్నీ కూడా ప్రజలకు ఏరకంగా ఉపయోగపడ్డాయో. మన ఉద్యోగ నిర్వహణలో ఏ రకమైనటువంటి ఒత్తిళ్ళను ఎదుర్కొని కూడా మనం మన విధుల్ని ఏరకంగా నిర్వర్తించామో అలాగే మన పిల్లల్ని పెంచి ఈరోజు ఎంత ప్రయోజకులుగా చేయడంలో మన పాత్ర ఏ రకంగా ఉందో ఇవన్నీ కూడా రిటైర్ అయిన తర్వాత ఒకరి భావాలను ఒకరు పంచుకుంటూ ఉంటే ఎంతో ఆనందంగా సంతోషంగా ఉంటుందని అన్నారు.

రిటైర్ అయిన ప్రతి ఉద్యోగి తమ ఉద్యోగ నిర్వహణలో అలసిపోయి కొంత విశ్రాంతి తీసుకొనుటకు మిత్రులతో కొంత సమయాన్ని కలిసి గడుపుటకు ఒక వేదిక కావాలని అప్పటి రిటైర్డు పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాని మరియు పలువురు సభ్యులు అప్పుడు శాసనసభ్యునిగా ఉన్న నన్ను కలువగా ఆరోజు ఎమ్మార్వో,మున్సిపల్ కమిషనర్ గార్లతో మాట్లాడి ఈ భవన నిర్మాణానికి స్థలం కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఈరోజు ఇంతమంది రిటైర్డ్ ఉద్యోగులకు ఇలా ఉపయోగపడుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అవకాశం ఉంటే ఇక్కడ రిటైర్డ్ ఉద్యోగుల కొరకు యోగ క్లాసులు, మెడికల్ క్యాంపులు ఇలా రకరకాల సేవా కార్యక్రమాలకు ఈ భవనాన్ని ఉపయోగించుకుంటే బాగుంటుందని సూచించారు.అనంతరం 75 సంవత్సరాలు దాటిన రిటైర్డ్ ఉద్యోగులు పలువురికి ఈ సందర్భంగా శాసన మండలిసభ్యులు మర్రి రాజశేఖర్ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట పెన్షనర్స్ అసోసియేషన్ అ ధ్యక్షులు లంకా ఆదినారాయణ రెడ్డి ,చుక్కా విన్సెంట్ పాల్ బిట్రా నాగేశ్వరరావు,బి. వెంకటప్ప,కె. జాషువా ఉమామహేశ్వరరావు లి తదితరులు ఉన్నారు



## మంత్రాలయం లో ఘనంగా మారి కాంబ దేవికి దేవర ఉత్సవాలు లో పాల్గొన్న మాజి టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామరెడ్డి. మండల అధ్యక్షులు. భీమిరెడ్డి. విశ్వనాథరెడ్డి

అక్షర విజేత మంత్రాలయం

కర్నూలు జిల్లా. మంత్రాలయం లో దేవర ఉత్సవాల సందర్భంగా మారికాంబ దేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్న పెద్దాయన టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు/వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి. ఈయనతో పాటు వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి , మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి , సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య , వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర , ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి , ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్ శెట్టి మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు అతిథులకు గోరుకల్లు కృష్ణ స్వామి, మల్లికార్జున, జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువ కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు.

## బూదూరు గ్రామంలో వైస్సార్సీపీ కార్యకర్త గృహాన్ని ప్రారంభించిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు. వై ప్రదీప్ రెడ్డి

అక్షర విజేత మంత్రాలయం



మంత్రాలయం మండల పరిధిలోని బూదురు గ్రామంలో వైసీపీ కార్యకర్త ఆర్ సైలిస్ హుస్సేనమ్మ దంపతులు నూతనంగా నిర్మించిన గృహాన్ని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వై.ప్రదీప్ రెడ్డికి గ్రామ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనను కార్యకర్త శాలువా కప్పి గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బూదూర్ లక్ష్మీనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి,జక్కయ్య లక్ష్మన్న వెంకటరెడ్డి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మంత్రాలయం పోలీస్ స్టేషన్ నందు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన యస్.మల్లికార్జున

### మంత్రాలయం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రామానుజులు ను మర్యాదపూర్వకంగా కలసినా ఎస్సై యస్. మల్లికార్జున

అక్షర విజేత మంత్రాలయం

ఈ దినము అనగా 17.12.2025 వ తేదీన మంత్రాలయం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన యస్. మల్లికార్జున మంత్రాలయం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రామానుజులు ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. .

సిఐ. పి. రామానుజులు మాట్లాడుతూ కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై కి మంత్రాలయంలో గతంలో నమోదై పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేయడమైనది. , గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా చూస్తూ శాంతి భద్రతలను కాపాడాలని సూచించడం అయినది మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనం నిమిత్తం మంత్రాలయం



కు వచ్చు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా , ట్రాఫిక్ సమస్య ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలియజేయడమైనది

వచ్చేస్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా గ్రామాలలో ఉన్న చెడు నడత గల వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని



సూచించడం అయినది.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగులు చర్యలు తీసుకోవాలని ఎస్ఐ కి సూచనలు ఇవ్వడమైనది

## కోసిగి మండలం వివిధ గ్రామాలలో గ్రామ దేవతల ఘనంగా దేవర లో పాల్గొన్న మంత్రాలయం టిడిపి సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణారెడ్డి. ఎన్ .రాజారెడ్డి. ఎన్ రఘునాథ్ రెడ్డి

అక్షర విజేత మంత్రాలయం



కోసిగి మండలంలోని దిద్ది అగుసునూరు, కొల్మాన్ పేట మరియు కౌతాళం మండలంలో నదిచాగి, హాల్వి, గుడికంబాలి, చిరుతపల్లి, కరిణి, తిప్పలదొడ్డి, కాత్రికి, కుంబళనూరు గ్రామలలో అత్యంత వైభవంగా నిర్వహించిన మారికాంబ దేవర మహోత్సవాల్లో మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు వారి సోదరులు శ్రీ ఎన్.రఘునాథ్ రెడ్డి, మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణ రెడ్డి మరియు యువ నాయకులు ఎన్.రాజారెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొని గ్రామ ప్రజల సుఖశాంతులు, నియోజకవర్గ అభివృద్ధి కోసం హృదయపూర్వకంగా ప్రార్థనలు చేశారు.

దేవత ఆశీస్సులు %-% ప్రజల ఆదరణ %-% ఇదే కూటమి బలం

ప్రజల పండుగల్లో భాగస్వాములవ్వడమే నిజమైన నాయకత్వానికి ప్రతీకఈ కార్యక్రమంలో రెండు మండలాల టీడీపీ అధ్యక్షులతో పాటు కూటమి ముఖ్య నాయకులు,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## ఎమ్మిగనూరు పట్టణంలో ఆదోని జిల్లా కోసం 8వ రోజు రిలే నిరాహార దీక్షలు - రిలే నిరాహార దీక్షలకు మద్దతు ఇచ్చిన బిఎస్పి నాయకులు

అక్షర విజేత ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు లో ఏర్పాటు చేసినట్టు వంటి ఆదోని జిల్లా సాధన జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎనిమిదవ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా బహుజన సమాజ్ పార్టీ మరియు బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ మద్దతు తెలుపుతు రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది. ఆదోని జిల్లా చేయాలి అనే విషయంపై ముఖ్య అతిథులుగా విచ్చేసిన బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడ్డామని నిరంతరం చెప్పుకునే ఐదు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఆదోని జిల్లా విషయమై ఎందుకని మాట్లాడటం లేదు అని ప్రశ్నించారు. తమ స్వార్ధ రాజకీయాలకు ప్రజలను, ప్రజాసంఘాలను మభ్యపెడుతూ ఆదోని జిల్లా విషయాన్ని అడ్డుకుంటే మాత్రం సహించేది లేదు అని తెలియజేశారు. తదనంతరం మాట్లాడిన బీఎస్పీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య మాట్లాడుతూ ఆదోని నీ జిల్లా చేసేంతవరకు బహుజన సమాజ్ పార్టీ వెనక్కు తగ్గదని ఎంతటి ఉద్యమానికైనా పూనుకుంటామని ఐదు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఇందు విషయమై స్పందించని ఎడల వారి ఇంటిని కూడా ముట్టడిస్తామని తెలియజేశారు. ఆదోని జిల్లాను చేయకపోతే రాబోయే ఎన్నికలలో ఆదోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరూ మిమ్మల్ని గద్దె దింపే కార్యక్రమానికి శ్రీకారం చుడతారు అని హెచ్చరిక జారీ చేస్తున్నారు. రిలే నిరాహార దీక్షలో భాగంగా




బీఎస్పీ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆంధ్రి బంగారప్ప మాట్లాడుతూ ఆదోని జిల్లా అయితేనే ఐదు నియోజకవర్గాల అభివృద్ధి జరుగుతుందని అందులో మరి ముఖ్యంగా ఎమ్మిగనూరు ప్రాంతం అభివృద్ధి త్వరగా సాధ్యమవుతుందని,ఆర్డిఎస్ కుడి కాలువ కూడా త్వరగా సాధ్యమవుతుందని, లేనియెడల పక్షిమ ప్రాంతా అభివృద్ధి కలగానే మిగులుతుందని అన్నారు. అధికార పార్టీ నాయకులు సొంత ప్రయోజనాల కోసం ఆదోనిని జిల్లా చేయాలని పోరాటం చేస్తున్న ప్రజా విద్యార్థి సంఘాలను ఆందోళనకు గురి చేస్తూ తప్పుడు ధోవా పట్టిస్తున్న ఎమ్మెల్యేలు ఎవరైతే ఉన్నారో వారికి ఒక్కటే తెలియజేస్తున్నాం యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఆదోనిలో ప్రవేశించినప్పుడు రెండవ ముంబై గా పేరు పొందిన ఆదోనిని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నూతన జిల్లాగా ప్రకటిస్తాము అని ఇచ్చిన మాట గుర్తుందా లేదా అని ఆంధ్రి బంగారప్ప వాపోయారు. తదనంతరం బొగ్గుల అనుమన్న బహుజన విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఆదోనిని జిల్లా చేసేంతవరకు భారీ ఎత్తున ఉద్యమానికి పూనుకుంటాం. ఐదు నియోజకవర్గాల్లో భారీ ఎత్తున ఉద్యమాలకి తెర లేపుతూ బందును ప్రకటిస్తామని హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ కర్నూలు జిల్లా అధ్యక్షులు గుడిపి సామేలు, బీఎస్పీ రాష్ట్ర వాల్మీకి బాయిచర్ కమిటీ కన్వీనర్ బోయ రవి, బీఎస్పీ ఎమ్మిగనూరు అసెంబ్లీ ఇన్చార్జి ప్రశాంత్, బి ఎస్ పి అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సెక్రెటరీ రాజు, బీఎస్పీ ఎమ్మిగనూరు అసెంబ్లీ ట్రెజరర్ అరె కంటి బాలు, బి వి ఫ్ ఎమ్మిగనూరు తాలూకా కన్వీనర్ వీరపోగు లక్ష్మన్న,బిఎస్పీ గోనెగండ్ల మండల అధ్యక్షులు రాజేష్,వీరేష్,చంద్ర, రాజు, ప్రసన్న, బిఎస్పీ కార్యకర్తలు ఆదోని జిల్లా జేఏసీ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులపై హెల్మెట్ తప్పనిసరి.:ఎస్సై టి శివరామకృష్ణ. ఎడ్లపాడులో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం.

ఎడ్లపాడు అక్షర విజేత

పల్నాడు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు జాతీయ రహదారులపై రోడ్డు భద్రతను బలోపేతం చేయడం లక్ష్యంగా “హెల్మెట్ లేకుండా జాతీయరహదారిలో ప్రవేశం లేదు” అనే నిబంధన అమలు అవుతున్నందున ప్రజలకు అవగాహన కార్యక్రమం ఎడ్లపాడు ఎస్సై టి శివరామకృష్ణ నిర్వహించారు.ఈ సందర్భంగా బుధవారం ఎడ్లపాడు హైవే ప్రవేశ ద్వారం వద్ద ఎడ్లపాడు ఎస్సై టి శివరామకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బందితో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రమాద సమయంలో ప్రాణ రక్షణలో హెల్మెట్ ప్రాధాన్యత గురించి వివరించారు. హెల్మెట్ లేకుండా జాతీయ రహదారిపై ప్రయాణించడం చట్టవిరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై టి శివరామకృష్ణ హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణ భద్రతను కాపాడుకోవాలని కోరారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.



# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### వడ్డీ రఘురామ నాయుడు

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆక్వా కల్చర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురామ నాయుడు హామీ ఇచ్చారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా 20వ తేదీన తాడేపల్లిగూడెం నిర్వహించే దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా స్థాయి సదస్సుకు రఘురామ నాయుడుని ముఖ్యఅతిథిగా ఆహ్వానించే నిమిత్తం సంఘ నాయకులు బుధవారం ఆయన కలిశారు. వారి ఆహ్వానానికి ఆయన సానుకూలంగా స్పందించారు. దివ్యాంగుల సమస్యలను విని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సదస్సు నిర్వహణకు తన వంతుగా ఆయన 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. వైసీపీ పార్టీ ఎప్పుడు దివ్యాంగులకు అండగా ఉంటుందన్నారు.

